

ప్రజాజ్యోతి
నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి
మంగళవారం ।16 । జులై । 2024 పేజీలు: 10

## అంగన్వాడీ టీచర్స్, ఆయాల సమస్యలు పరిష్కరించాలంటూ ఎమ్మెల్యే బిఎల్ఆర్‌కు వినతి



2



### ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడే

# పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

నల్లగొండ జులై 15(ప్రజాజ్యోతి): ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి సందర్భంగా ఆయన ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను ఒకటికి రెండుసార్లు చదివి, పిర్యాదుదారులతో మాట్లాడి సమస్యను తెలుసుకుని ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. జిల్లా అధికారులను తన వద్దకు పిలిపించుకొని ఫిర్యాదులు పరిష్కారం అయ్యేలా చూశారు. ప్రజావాణి ఫిర్యాదులను అన్ని స్థాయిలలో ఎప్పుటికప్పుడే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఫిర్యాదులు జాప్యం చేయకూడదని, మండల, గ్రామ స్థాయిలో సైతం ఇదే పద్ధతిని అనుసరిస్తే ప్రజల ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కారం అవుతాయని, దానివల్ల ప్రజలకు మేలు కలుగుతుందని అన్నారు. కాగా సోమవారం (73) ఫిర్యాదులు రాగా వీటిలో ఎప్పటిలాగే వ్యక్తిగత సమస్యలు, భూ సంబంధిత సమస్యలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, హాస్టల్ సీట్లు వంటివి ఉన్నాయి. ఈకార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించాలి

### మండల,మున్సిపల్ స్థాయిలలో ప్రజావాణి తప్పక నిర్వహించాలి
### పారిశుధ్య పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి
### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట కలెక్టరేట్,జూలై 15(ప్రజాజ్యోతి):ప్రజా సమస్యల పరిష్కార దిశగా సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లతతో కలసి పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని మండలాల తో పాటు మున్సిపాలిటీల లో ప్రజాసమస్యలపై ప్రజావాణి కార్యక్రమం తప్పక నిర్వహించాలని అలాగే అధికారులు తప్పక పాల్గొనాలని ఆదేశించారు.జిల్లాలో ని జి.పి లు,మున్సిపాలిటీలలో ఎప్పడికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని,దోమల నివారణకై ఫాగింగ్ చేపట్టాలని సూచించారు.జిల్లాలో ప్రతి కార్యాలయ పరిధిలో బయో మెట్రిక్ విధానం అమలు చేయాలని,ఉద్యోగులు,సిబ్బంది సమయాపాలన పాటించాలని అలాగే మూమెంట్ రిజిస్టర్,సెలవుల రిజిస్టర్ తప్పక నిర్వహించాలని సూచించారు.జిల్లా స్థాయి ప్రజావాణిలో ఎక్కువగా భూములపై ఎక్కువ దరఖాస్తులు వస్తున్నందున అట్టి దరఖాస్తులను ఆయా మండల తహశీల్దార్లకు సత్వర చర్యలకై పంపించడం జరుగుతుందని అట్టి దరఖాస్తులు వెంటనే పరిష్కారించాలని,కానీ పక్షంలో దరఖాస్తు దారునికి తెలపాలని సూచించారు.ప్రజావాణిలో భూ సమస్యలపై 39 దరఖాస్తులు,డి.ఆర్.డి.ఓ 17,బి డబ్ల్యు ఓ 7,ఇతర శాఖలకు సంబంధించి 16,మొత్తం దరఖాస్తులు 79 అందాయని సంబంధిత శాఖల వారీగా తదుపరి చర్యలకై పంపించడం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ మధుసూదన్ రాజు,సి.పి.ఓ కిషన్,డి.ఈ. ఓ అశోక్,డి డబ్ల్యు ఓ వెంకటరమణ,సంక్షేమ అధికారులు శంకర్, అనసూర్య, జగదీశ్వర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకుడు.. పంతులుగా మారిన వేళ!

### అంగన్వాడీ లో ఓనమాలు దిద్దించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్
### ప్రభుత్వ పారశాలలో ఉచితంగా నోటు పుస్తకాల పంపిణీ



మిర్యాలగూడ, జులై15,( ప్రజా జ్యోతి ): ఊహ తెలియని ఆ చిన్నారి అనుకుంటుంది... ముసిముసి నవ్వులతో తన చెంతనే కూర్చొని...చిట్టి చేతులతో అ ఆ లు దిద్దిస్తున్నది.. కొత్తగా "బియ్యం బడి"లోకి వచ్చిన మాస్టారు అని... కానీ పసిదానికి తెలీదు ఆయన సాక్షాత్తు ఈ నియోజకవర్గ ప్రజా సేవకుడు అని... అభివృద్ధిని కాంక్షించే సామాజిక సేవకుడని... తమ ఆలనా పాలన, విద్యాభివృద్ధికై నడుం బిగించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ అని తెలుసుకొని తెగ సంబరపడిపోయింది. ఈ ఆహ్లాదకర ఘటన వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ అర్ )ఓ చిన్నారి చేత ఓనమాలు దిద్దించాడు. రాష్ట్రవ్యాప్తంగా సోమవారం నుండే అంగన్వాడి కేంద్రాలలో అమ్మ మాట బడిబాట కార్యక్రమం మొదలవడం విశేషం. ఈ సందర్భంగా ఆయన పిల్లలకి, గర్భిణీలకు అందిస్తున్న పౌష్టికాహారం తనిఖీ చేశారు. పేద పిల్లలకు అక్షరాలను నేర్పే మొదటి గురువు అంగన్వాడి టీచరే అని అన్నారు. విద్యార్థులను పెద్ద ఎత్తున బడి వాతావరణం వైపు,ప్రభుత్వ విద్య వైపు మరలించేందుకు

..మిగతా 2లో



# ప్రజాసేవకుడు.. పంతులుగా మారిన వేళ!

మొదటి పేజీ తరువాయి...

అంగన్వాడి టీచర్లు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను వినియోగించుకొని విద్యలో మరింత అభివృద్ధి చెందాలని కోరారు. విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ :- అదే గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలను అందించారు. అనంతరం పాఠశాలను పరిశీలించారు. పాఠశాలలో మౌలిక వసతులన్నీ సక్రమంగా కల్పించాలని ప్రధాన ఉపాధ్యాయులను కోరారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించాలని కోరారు. మధ్యాహ్న భోజనం తో పాటు ఉచితంగా పుస్తకాలను అందజేస్తూ నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులచే విద్య బోధన నడిపే ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చదివించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య, మండల విద్యాశాఖ అధికారి బాలాజీ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడ బోయిన అర్జున్, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కు పంపిణీ

## మాజీ ఎమ్మెల్యే నోముల భగత్



నిడభనూరు, జూలై 15(ప్రజాజ్యోతి): నిడమానూరు మండలంలోని మార్లగడ్డ క్యాంపు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ ఉపసర్పంచ్ గొడ్తి శ్రీనివాస్(45) గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు విద్యుత్ఘాతం వల్లన మరణించారు. వారికి బిఆర్ఎస్ పార్టీ క్రియాశీలక సభ్యత్వం పొందడం వల్లన వారికి మంజూరైన బిఆర్ ఎస్ పార్టీ తరపున ఇన్సూరెన్స్ చెక్కును సోమవారం నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ,గొడ్తి శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు 2,00,000/-(రెండు లక్షల రూపాయల)చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాటి సత్యపాల్, బీఆర్ఎస్ నాయకులు బొల్లం రవి, నల్లబోతు వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ విజయ్, మద్దిపూడి శ్రీనివాస్ రావు, వైట్ల శ్రీనివాస్, జొన్నలగడ్డ వెంకట్ రెడ్డి, బూడిద గోవింద్ , కూరాకుల వెంకటేశ్వర్లు, గున్ రెడ్డి వంశీ రెడ్డి, గొడ్తి నవీన్ , ముఖ్య నాయకులు , తదితరులు,పాల్గొన్నారు.

# ఎస్సైలతో పాటు వైన్స్ షాప్ ఓనర్లతో డిఎస్పీ సమావేశం



చండూర్ జులై 15 (ప్రజాజ్యోతి)చండూరు పోలీస్ స్టేషన్ లో మునుగోడు, చండూర్, గట్టుప్పల్ మండలాల ఎస్సైలతో పాటు వైన్స్ షాప్ ఓనర్లతో నల్గొండ డిఎస్పీ శివరాం రెడ్డి సమావేశం నిర్వహించినారు. వారు మాట్లాడుతూ బెల్ట్ షాప్‌లకు మద్యం అమ్మవద్దని, సిండికేట్ అమ్మకాలకు సహకరించొద్దని వైన్స్ ఓనర్లను ఆదేశించారు. పరిమితికి మించి మద్యం అమ్మిన వైన్ షాప్ ఓనర్ల పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరిక చేశారు.

# అంగన్వాడీ టీచర్స్, ఆయాల సమస్యలు పరిష్కరించాలంటూ ఎమ్మెల్యే బిఎల్ఆర్‌కు వినతి



మిర్యాలగూడ,జూలై 15, (ప్రజాజ్యోతి): అంగన్వాడీ టీచర్స్,ఆయాల సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటీయు) ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియూ రాష్ట్ర నాయకులు డి.మల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి మాట్లాడుతూ అంగన్వాడి సమస్యలపై జరగబోయే అసెంబ్లీలో ప్రస్తావించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. జీఓ 10ని రద్దు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ పెంచుతూ, విఆర్ఎస్ సౌకర్యం కల్పించాలని దానికోసం కొత్త జీఓ ఇవ్వాలని కోరారు. హెల్పర్లకు పాత పద్ధతిలోనే ప్రమోషన్ ఇవ్వాలని, 24 రోజుల సమ్మె వేతనం, ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. రిటైర్మెంట్ సమయంలో టీచర్కు 2 లక్షలు, హెల్పర్ కు లక్ష రూపాయలు ఇవ్వాలన్నారు. అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత సౌకర్యం కల్పించాలని కోరారు. వేతనాలు ప్రతినెల 5 లోపు చెల్లించాలని, రెండో పిఆర్సి ప్రకారం 5 శాతం ఐఆర్ వర్తింపచేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి చెల్లించాలని, జీఓ 11ను సవరించాలని కోరారు. ఐసిడిఎస్ లో ఆన్లైన్ యాప్ లన్నిటిని రద్దు చేయాలని ఒకే యాప్ ఉండే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఆరోగ్యలక్ష్మి మెనూ చార్జీలు పెంచాలని, అంగన్వాడీ ఉద్యోగులకు ఆసరా, కళ్యాణ లక్ష్మి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నిటిని వర్తింప చేయాలన్నారు. పీఆర్సి బకాయిలు జూలై 2021 అక్టోబర్ నవంబర్ మూడు నెలలవి వెంటనే చెల్లించాలన్నారు. ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలని, పక్కా భవనాలు, మౌలిక వసతులు కల్పించాలని కోరారు. బిఎల్ఓ డ్యూటీలు రద్దు చేయాలన్నారు. ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, ఎండాకాలంలో ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా అంగన్వాడి కేంద్రాలకు వేసవి సెలవులు ఇవ్వాలన్నారు. కారుణ్య నియామకాలు అమలు చేయాలని, జీఓ 14, 8 లను సవరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు బొందు పార్వతి, బెజ్జం నాగమణి, స్వరాజ్యం, రషీదా బేగం, గుంటి విజయ, రాధభాయి, వసీమ బేగం, లక్ష్మీ, నాగమ్మ, చంద్రకళ, జ్యోతి, యాదమ్మ, ఝాన్సీ పాల్గొన్నారు.

# రహదారిపై అడ్డుగా నిర్మించిన గోడ

## తొలగించి,రోడ్డు పునరుద్దరించాలంటూ ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా



మిర్యాలగూడ, జులై 15,( ప్రజా జ్యోతి ): 35 ఏళ్లుగా కాలనీవాసులందరికీ ఉపయోగకరంగా ఉన్న రహదారిని కొందరు పనిగట్టుకుని ముళ్ళకంపలతో ఆక్రమించి,రోడ్డుపై ఏకంగా గోడ నిర్మించి ఇబ్బంది గురి చేస్తున్నారంటూ సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఆర్డిఓ కార్యాలయం ఎదుట ఎం సి పి ఐ యు ఆధ్వర్యంలో కాలనీవాసులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎం సి పి ఐ యు రాష్ట్ర నాయకుడు వస్కుల మట్టయ్య, ఎలకాని శ్రీనయ్య, దొండ మల్లయ్యలు మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం ఉమ్మడి దొండ వారి గూడెం గ్రామ పంచాయతీ ఆవాస గ్రామమైన జేత్యాతండాలో 1989లో 45 బీసీ కుటుంబాలకు కాలనీ నిర్మించేందుకు,దానికి రహదారి కోసం దొండవారిగూడెం గ్రామానికి చెందిన వీరమల్ల సోమయ్య అనే వ్యక్తి సర్వే నెంబర్ 444లో తన సొంత భూమిని ప్రభుత్వానికి దానంగా ఇచ్చారని అన్నారు. ఆ భూమిలో ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు నిర్మించి బీసీ లకు పంపిణీ చేశారన్నారు. అనంతరం జేత్యా తండా ప్రత్యేక గ్రామపంచాయతీ గాఏర్పడిందని తెలిపారు. గత 35 సంవత్సరాలుగా అదే రహదారిని తండా వాసులు, బిసి కాలనీ వాసులు ఉపయోగించుకుంటున్నారని అన్నారు. ఇటీవల కాలంలో కొందరు పనిగట్టుకుని తాండవాసులకు బీసీ కాలనీవాసులకు మధ్య చిచ్చుపెట్టి రహదారి ముళ్ళకంపలతో మూసివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ కాలనీకి అదొక్కటే మార్గం ఉండి చుట్టూ పొలాలు ఉండటంతో దారి ముయ్యడంతో విద్యార్థులు కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఈ విషయంపై గతంలో మిర్యాలగూడ తాహాసిల్దార్ కు,ఆర్డీవోకు, డీఎస్పీకి ఫిర్యాదు చేయగా సమస్య పరిష్కారం కాకపోగా, ముళ్ళకంపల స్థానంలో ఏకంగా సిమెంట్ ఇటుకలతో పూర్తిగా రహదారిపై అడ్డుగోడ కట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చర్యతో పూర్తిగా బీసీ కాలనీ దిగ్బంధం చేసినట్లు అయ్యిందని, రోజువారి కార్యక్రమాలకు కూడా ఎటు వెళ్లలేని దుస్థితి నెలకొందని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఎస్పీలు స్పందించి అడ్డుగోడను తొలగించి, రహదారిని పునరుద్ధరించాలని కోరారు. అనంతరం వినతి పత్రాన్ని కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ చిర్ర మల్లేష్, ఎలకాని రమణ, కటికర్ల శ్రీను,దొండ వారి, దొండ గోవిందమ్మ, నవీన్, కటికర్ల సంధ్య,నారాయణ, ఎం సి పి ఐ యు జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి,వస్కుల సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రత పాటించండి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం



మునగాల జులై 15 (ప్రజా జ్యోతి): మునగాల మండలం తాడువాయి గ్రామంలో ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం తాడువాయి గ్రామంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపును పరిశీలించారు. తాడువాయి గ్రామంలోని పలు వీధులలో తిరుగుతూ జ్వర పీడితుల ఇంటికి వెళ్లి పరీక్షించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు తెలియజేశారు. తాడ్వాయి గ్రామంలో వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రామసభలో డాక్టర్ కోటాచలం మాట్లాడుతూ వర్షాకాలం కావున ప్రజలు వర్షపు నీరు నిలవకుండా చూసుకోవాలని, వేడి ఆహారాలు మాత్రమే తీసుకోవాలని, సాధ్యమైనంత వరకు ప్రజలు వేడి నీటిని తాగాలని, అనునిత్యం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాజియా, జిల్లా మాస్ మీడియా అధికారి అంజయ్య, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, రేపాల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ శ్రీశైలం, డాక్టర్ వినయ్, వైష్ణవి, మునగాల మండల మాజీ వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య, వైద్య సిబ్బంది లింగం రామకృష్ణ, శారద, శ్రీనివాస్, లింగయ్య, ఏఎన్ఎంలు సుచరిత, మమత, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శి సతీష్, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై కఠినంగా వ్యవహరిస్తాం

**పట్టణ సీఐ రాము**

కోదాడ టౌన్ జులై 15 (ప్రజా జ్యోతి): సైబర్ నేరాలపై పోలీసులు యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తుందని కోదాడ పట్టణ సిఐ రాము అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని సుగుణ కళాశాల లో సైబర్ నేరాల పై పోలీసు కళా జాత ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సు లో ఆయన మాట్లాడారు. చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా,ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటిపివివరాలు ఇతరులకు తెలపవద్దు,





ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. వేధింపుల పై 100 కు సమాచారం ఇవ్వాలన్నారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. పుట్టిన తేదీలను,ఫోన్ నెంబర్లను పాస్వర్డ్‌గా పెట్టుకోవద్దని సూచించారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థినిల కు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఏఎస్ఐ చారి సుగుణ కాలేజ్ ప్రిన్సిపల్ ధనీష్, పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ యాకూబ్ కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపి, క్రిష్ణ,చారి, నాగర్జున విద్యార్థినిలు పాల్గొన్నారు.

# గోల్డెన్ జూబ్లీ వేడుకలకు మంత్రి, ఎమ్మెల్యేకు ఆహ్వానం

**మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని ఆహ్వానించిన లారీ అసోసియేషన్ నాయకులు**



కోదాడ టౌన్ జులై 15( ప్రజా జ్యోతి): ది కోదాడ లారీ అసోసియేషన్ ను స్థాపించి 50 వసంతాలు అవుతున్న సందర్భంగా ఆగస్టు 5న కోదాడలో ఘనంగా జరిగే గోల్డెన్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరు కావాలంటూ మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని ది కోదాడ లారీ అసోసియేషన్ నాయకులు హైదరాబాదులోని వారి నివాసంలో అధ్యక్షులు కనగల. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి వేడుకలకు ఆహ్వానించారు. ఉమ్మడి రాష్ట్రంలోనే ఎంతో ఘనమైన చరిత్ర కలిగిన కోదాడ లారీ అసోసియేషన్ వేడుకలకు ఆల్ ఇండియా, సౌత్ ఇండియాహొ నాయకులు, ముఖ్యంగా ఏపీ, తెలంగాణ నుంచి ప్రముఖులు హాజరవు తున్నట్లు వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సంద ర్భంగా మంత్రి, ఎమ్మెల్యేహొ తప్పనిసరిగా వేడుకలకు హాజరవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు పైడిమర్రి. వెంకటనారాయణ, తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్, ది కోదాడ లారీ అసోసియేషన్ మాజి అధ్యక్షులు రామినేని. శ్రీనివాసరావు, కోదాడ అసోసియేషన్ అధ్యక్షు లు కనగల. నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి తూనం. కృష్ణ, కోశాధికారి యలమందల. నరసయ్య, జిల్లా సలహాదారులు విలాసకవి. నరసరాజు తదితరులు పాల్గొన్నారు.



# నూతన ప్రిన్సిపల్ ను సన్మానించిన కొండమల్లేపల్లి సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పేరెంట్స్ కమిటీ

కొండమల్లేపల్లి, జూలై 15, ప్రజాజ్యోతి: తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల కొండమల్లేపల్లి నూతన ప్రిన్సిపాల్ గా శ్రీమతి శౌరీలు నూతనంగా ప్రిన్సిపాల్ గా జాయిన్ అయిన సందర్భంగా కొండమల్లేపల్లి సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యములో మర్యాద పూర్వకంగా ప్రిన్సిపాల్ ని కలిసి శాలువా కప్పి స్వాగతం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రామాణికమైన విద్య, సాధ్యమైనంత మేరకు నాణ్యమైన మెనూ పాటించేలా, కో కరిక్యులర్ ఆక్టివిటీస్ తో పాటుగా, ఆరోగ్య భద్రతతో, విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను ప్రోత్సాహించేలా విద్యార్థినులు వివిధ సబ్జెక్ట్ అంశాలలో సమగ్ర విజ్ఞానం పెంపొందించుకునేలా ప్రోత్సాహక వాతావరణం అమలు చేయాలని కోరడం జరిగింది.





# చేనేత హస్తకళ వస్త్ర ప్రదర్శనను ఆదరించాలి

కోదాడ టౌన్ జులై 15 (ప్రజా జ్యోతి): పట్టణంలోని వర్తక సంఘ భవనంలో ఏర్పాటుచేసిన చేనేత హస్తకళ వస్త్ర ప్రదర్శనను ఆదరించాలి అని నిర్వహకులు ముద్దాడ దుర్గాప్రసాద్ కోరారు. సోమవారం పట్టణంలోని వర్తక సంఘ భవనంలో చేనేత హస్తకళ వస్త్ర ప్రదర్శనకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కళాభారతి చేనేత హస్తకళ మేళ ఈనెల 21వ తారీకు వరకు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. కళాభారతి చేనేత హస్తకళ మేళాలో ఖాదీ షర్ట్స్, ఖాదీ టాప్స్, జైపూర్ బెడ్ షీట్స్, హైదరాబాద్ టాప్స్, మంగళగిరి డ్రెస్ మెటీరియల్స్, చీరాల శారీస్, డ్రెస్సెస్, వీటితోపాటు వన్ గ్రామ్ జ్యువెలరీ, బ్యాంగిల్స్, వరంగల్ ఐటమ్స్, లేడీస్ కి కావలసిన చిన్న చిన్న వంట సామాగ్రి లభిస్తాయి అని తెలిపారు. హస్త కళాకారులు తయారు చేసిన కొయ్య బొమ్మలు, పలు రకాల వస్తువులను, చేనేత వస్త్రాలను సరసమైన ధరలకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆర్ ప్రసాద్ రావు, సమీర్ కోటేశ్వరరావు, సోనాల్ ,విగ్నేష్, మల్లేశ్వరి, మక్కన్ తదితరులు పాల్గొన్నారు.

# సంకల్ప హాస్పిటల్ కోదాడ నందు అరుదైన శస్త్ర చికిత్స

కోదాడ టౌన్ జూలై 15 (ప్రజా జ్యోతి): మేళ్లచెరువు మండలం రామాపురం గ్రామానికి చెందిన సైదారావు అనే వ్యక్తి తన వ్యక్తిగత పనుల నిమిత్తం రేవూరు వెళ్లి వస్తుండగా తన బైకు అదుపుతప్పి కింద పడటం వలన మోకాలి గాయానికి సంబంధించి ఎసిఎల్ లిగమెంట్ (అంటీరియర్ క్రూషియల్ లిగమెంట్) తెగిపోవడం వలన కోదాడ లోని సంకల్ప హాస్పిటల్ నందు డాక్టర్ సందీప్ రెడ్డి,డాక్టర్ కార్తీక్ ,ఆధ్వర్యంలో శస్త్ర చికిత్స నిర్వహించడం జరిగినది. ఈ సందర్భం గా డాక్టర్ సందీప్ రెడ్డి మాట్లాడుతూ ఇది చాలా అరుదుగా సంభవించే సమస్య మోకాలికి రోడ్డు బలంగా తాకడం వలన మోకాలి లోపల లిగమెంట్ ఇంజూరీ జరిగినది. అర్థోస్కోపిక్ సర్జరీ ద్వారా ఇంప్లాంట్ వేసి లిగమెంట్ సరిచేయడం జరిగినది. దీనిలో డాక్టర్ కార్తీక్, డాక్టర్ సురేష్ మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

**ప్రజావాణి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని**
**జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే**



భువనగిరి,జులై 15 (ప్రజాజ్యోతి): సోమవారం నాడు కలెక్టరేటు సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి 65 ఫిర్యాదులను స్వీకరించారు. ఇందులో రెవిన్యూ శాఖ 50,ఎస్.సి.సంక్షేమ శాఖ 2,,మహిళా శిశు సంక్షేమ శాఖ 3,వ్యవసాయ శాఖ 2,జిల్లా పరిషత్,పరిశ్రమల శాఖ ఉపాధి కల్పన శాఖ,సర్వే ల్యాండ్ రికార్డు శాఖ భువనగిరి మున్సి పాలిటీ,పౌర సరఫరాలు శాఖ,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ,గృహ నిర్మాణం శాఖ ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రీవెన్స్ లో ప్రజల నుండి వచ్చే దరఖాస్తు లు వెంటనే పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమం లో,జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరుపి.బెన్ షాలోమ్,జిల్లా,స్థానిక సంస్థల అదనపు కలెక్టరు,కె.గంగాధర్, జిల్లా పరిషత్ సిఇఓ శోభారాణి,స్పెషల్ డిప్యూటీ కలెక్టరు జయశ్రీ,కలెక్టరేట్ సూపరిం టెండెంట్ పార్టసిం హ్మారెడ్డి,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మతోన్మాదాన్ని వ్యతిరేకించండి విద్యారంగాన్ని పరిరక్షించాలి

## మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ



నకిరేకల్ (కొండమల్లేపల్లి) జూలై 15 ప్రజాజ్యోతి: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతుల మూడవరోజు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ అధ్యక్షతనమతంబిమతోన్మాదం క్లాసును మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ బోధించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విద్యారంగంలోకి మతోన్మాదా భావాలను జపిస్తూ దేశ విద్యాలయాలలో అభ్యుదయ భావాలపై , దాడులు పెంచుతుంది శాస్త్రీయ విద్య విధానాన్ని వక్రీకరిస్తూ విద్యార్థులకు పుక్కటి పురాణాలు వలించి వారి మెదడును ముద్దు గారే విధంగా అవలంబిస్తున్నది అన్నారు అదేవిధంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్ మాట్లాడుతూ విద్యారంగంలో ఎదురవుతున్న సమస్యలు, సవాలపై చర్చించుకునేందుకు ఈ క్లాసులు నిర్వహించడం జరుగుతుందిన్నార్ రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలను ప్రోత్సహిస్తూ పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యా అందరికి అందని ద్రాక్ష లాగా మారిందన్నారు ప్రభుత్వ పాఠశాలలకు ప్రోత్సహించి అధిక నిధులు స్కూల్ గ్రాండ్స్ పెంచి అభివృద్ధి పరచాలని డిమాండ్ చేశారు ఇలాంటి తరుణంలో నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చి మతోన్మాద భావాలను పాఠ్యాంశాలలో పొందుపరచడం సిగ్గుచేటు అన్నారు ఇలాంటి తరుణంలో శాస్త్రీయ విద్యా విధానం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కావ్య ,లక్ష్మణ్, సైదా ,రమేష్, వెంకటేష్,జగన్, జగదీష్, వీరన్న ,సంపత్ , నవదీప్, చందు ,నవీన్ , యశస్వి, భాను తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఇంటర్ స్కూల్ క్విజ్ కాంపిటీషన్‌లో ప్రతిభ చాటిన రాజపేట విద్యార్థులు



రాజపేట జూలై 15 (ప్రజా జ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి ఇంటర్ స్కూల్ క్విజ్ కాంపిటీషన్లో రాజపేట బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటి బహుమతి గెలుపొందారు. సోమవారం ప్రధానోపాధ్యాయురాలు వివరాలు తెలిపారు. జీ.సీ.ఎన్. ఆర్. మెమోరియల్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ వారు జడ్. పి. హెచ్. ఎస్ గూడూరు లో ఈనెల 13వ తేదీన నిర్వహించిన యదాద్రి భువనగిరి జిల్లా స్థాయి ఇంటర్ స్కూల్ క్విజ్ కాంపిటీషన్ లో రాజాపేట ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు సంజయ్ , అక్షయ, అశ్విని పాల్గొని ఫైనల్ స్థాయిలో అర్హత పొంది 5 వ, స్థానములో వారి ప్రతిభను కనపరిచి 1000/- నగదు బహుమతి, ట్రోఫి, ప్రశంసా పత్రములను సాధించారు. సాధించినందునకు గాను పాఠశాల ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ప్రత్యేక అభినందనలు తెలిపారు.



# పారిశుద్ధ్య పనులపై నిర్లక్ష్యం తగదు

నడిగూడెం, జులై 15 ,ప్రజాజ్యోతి: గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు పై నిర్లక్ష్యం తగదని జిల్లా వైద్యాధికారి కోటా చలం అన్నారు. విష జ్వరాలతో బాధపడుతున్న మండలంలోని తెల్లబెల్లి గ్రామాన్ని సోమవారం సందర్శించారు. గ్రామంలోని వీధులన్నీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని అన్ని కాలనీల యందు మురుగు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రైనేజీలు ఎప్పటి కప్పుడు క్లీన్ చేయాలని సిబ్బందికి సూచించారు. పారిశుద్ధ్య పనులపై నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, డాక్టర్ లక్ష్మీప్రసన్న ఎంపీఓ దుర్గాప్రసాద్, పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి, వైద్య సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిడమనూరు మాజీ ఎంపిపికి సన్మానం

## ఎంపిపిని సన్మానించిన బిసీ ఉద్యోగ సంఘాల నాయకులు



నిడమనూరు ,జూలై 15, (ప్రజాజ్యోతి):నిడమనూరు మండల పరిషత్ అధ్యక్షురాలుగా ఐదు ఏళ్ళు పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసిన బొల్లం జయమ్మను బీసీ ఉద్యోగుల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మండలి రవికుమార్ అధ్యక్షతన సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్రాంత మండల విద్యాధికారి ,మాజీ మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశం మాట్లాడుతూ "బీసీల ఆడపడుచు బొల్లం జయమ్మ అందరికీ అందుబాటులో ఉండి ప్రజాసేవ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని అందరి మన్ననలు పొందినందుకు వారికి అభినందనలు తెలియజేస్తున్నారు .కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని వెంటనే బిసి కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈసందర్భంగా సన్మాన గ్రహీత బొల్లం జయమ్మ మాట్లాడుతూ"దివంగత ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య ఆశీస్సులతో ఎంపీపీగా ఎన్నికై ఐదు ఏళ్ళు శాయశక్తుల మండల అభివృద్ధికి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్నాల వెంకన్న యాదవ్ ,ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అర్వ అశోక్, దొద్దేని సాయిబాబు, కట్టెబోయిన సైదులు, నల్లబోతు శ్రీనివాస్, వట్టే రాములు, పసిమేకల శ్రీనివాస్ ,పండగ ఏడుకొండలు ,ఆవుదొడ్డి గంగరాజు, మండలి సత్యనారాయణ, వెంకన్న, బొల్లం రాముడు, దారం మల్లేష్ యాదవ్, తదితరులు, పాల్గొన్నారు.

# ఖాళీగా ఉన్న అంగన్ వాడి టీచర్లు ఆయా పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

## అంగన్వాడి టీచర్లు ఆయాల సమస్యలను పరిష్కరించి వారికి రావాల్సిన బకాయిలను వెంటనే ఇప్పించాలి

## పోత్నాక్ ప్రమోద్ కుమార్



భువనగిరి,జులై 15 (ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో భువనగిరి పురపాలక సంఘం,పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్ వాడి టీచర్లు మరియు ఆయా పోస్టులను భర్తీ చేయాలని మరియు అంగన్ వాడి టీచర్లు ఆయా సూపర్వై జర్ యొక్క సమస్య లను పరిష్కరించాలని,తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ డైరెక్టర్ నిర్మల కాంతి వెస్లీ,ని కోరిన పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ఈ సందర్భంగా రాష్ట్ర కమిషనర్ గారితో మాట్లా డుతూ,ఖాళీగా ఉన్న అంగన్ వాడి టీచర్లు,ఆయాలు, సూపర్వైజర్లు పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అంగన్ వాడి కేంద్రాలకు,సంబంధించి పక్కా భవనాలను నిర్మాణం చేయాలి,అంగన్వాడీ టీచర్లు ఆయాలు సూపర్వైజర్ యొక్క సమస్యలను వాళ్లకురావాల్సిన బకాయిలను వెంటనే ఇప్పించాలని,అంగన్వాడీ కేంద్రాలను,ప్లే స్కూల్ మాదిరిగా మోడల్ డిజిటల్ క్లాస్ రూమ్ లుగా ఏర్పాటు చేసి,చిన్నపిల్లలకు డిజిటల్ క్లాసుల,ద్వారా బోధన చెప్పే విధంగా ఏర్పాటు చేయించి ప్రజలకు మంచి సేవలు అందించి ప్రభుత్వాన్ని కూడా మంచి పేరు తీసుకు రావడానికి కృషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు , పడిగెల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు



# చట్టాన్ని అతిక్రమిస్తే కేసులు తప్పవు

## డి.ఎస్పి శివరామ్ రెడ్డి

మునుగోడు జూలై15(ప్రజాజ్యోతి): చట్టాన్ని చేతిలోకి తీసుకొని చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కేసులు తప్పవని డిఎస్పి శివరామ్ రెడ్డి అన్నారు. మునుగోడు నియోజకవర్గ పరిధి చండూరు మండల కేంద్రం సిఐ ఆఫీస్ నందు చండూరు,మునుగోడు,గట్టుప్పల్ వైన్ షాప్ యజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి మాట్లాడుతూ బెల్ట్ షాపులకు మద్యం అమ్మకాలు నిలిపివేయాలని,పరిమితికి మించి మద్యం ఎక్కువ విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారికి సూచన చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటయ్య,ఎస్సైలు చందా వెంకటేశ్వర్లు,ఉప్పు సురేష్,గుత్తా వెంకట్ రెడ్డి, కనగల్ ఎస్సైలు పాల్గొన్నారు.

# కేసులను త్వరితగిన పూర్తి చేయాలి

## యాదాద్రి జిల్లా న్యాయ మూర్తి,జయరాజు

భువనగిరి,జులై 15 (ప్రజాజ్యోతి): జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ,యాదాద్రిభువనగిరి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ,యాదాద్రిభువనగిరి అధ్యక్షులు,జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు అండర్ ట్రయల్ రివ్యూ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా వ్యాప్తంగా పెండింగులో ఉన్న క్రిమినల్ కేసులలో ముద్దా యిలుగా,ఉండి వివిధ జైలులలో విచారణ ఎదుర్కొం టున్న ఖైదీలుగా ఉన్న వారి కేసులను,త్వరితగతిన పరిష్కరించటానికి మరియు సదరు,కేసులలో చట్ట పరంగా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశములో కొన్ని తీర్మానాలు,కూడా చేసారు.ఈ సమావేశంలో యాదాద్రి భువనగిరి అదనపు జిల్లా కలెక్టర్,పి.బెన్ షాలోమ్, డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ యం.రాజేష్ చంద్ర పాల్గొన్నారు.



# పోలీస్ బెటాలియన్‌కు మా భూములు ఇవ్వం



## కలెక్టర్ కు వినతి పత్రం అందించిన 255 సర్వేనెంబర్ భూ బాధితులు

సంస్థాన్ నారాయణపురం, జూలై 15, (ప్రజాజ్యోతి) : మా భూములు పోలీస్ బెటాలియన్ కు కేటాయించవద్దని సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన 255 సర్వే నెంబర్ బాధితులు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ను కోరారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ తమ తాతలు తండ్రులు నుంచి మా వరకు 255 సర్వేనెంబర్ భూములలో సేద్యం చేస్తూ జీవిస్తున్నామన్నారు. గత 70 ఏళ్లుగా తమ కుటుంబ సభ్యులు రాళ్లూరప్పలు ఉన్న భూములను చదును చేసుకున్నారని తెలిపారు. గతంలో కొందరికి పట్టాలు ఇచ్చారని మరికొందరికి ఇవ్వలేదని తెలిపారు. ఇప్పటికీ పదుల సంఖ్యలో భూ సర్వే ని చేసి అర్హులను గుర్తించారన్నారు. ప్రభుత్వం అందరికీ నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వాలన్నారు. ఇట్టి భూమిని పోలీస్ బెటాలియన్ కు కేటాయించవద్దని కోరారు. ఈ భూములను నమ్ముకొని ఎంతో శ్రమను డబ్బును ఖర్చు చేశామని తెలిపారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఈ భూములపై కనేయడం సరి అయింది కాదన్నారు. వెంటనే పోలీస్ బెటాలియన్ కు ఇవ్వకుండా వారికి అనువైన విధంగా రాచకొండ ప్రాంతంలో భూములు కేటాయించాలని కోరారు. లేదంటే తాము ఆందోళన బాట పడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి చెలివేరు అంజయ్య, గిరిజన నాయకులు నెలవత లక్ష్మణ్, నరసింహా నాయక్, నరేందర్ నాయక్, చిలువేరు పెంటయ్య, చిలువేరు నారాయణ, చెలివేరు అంజయ్య, చిలువేరు రమేష్, చిలువేరు నరసింహా, పులమొని బిక్షపతి, బొమ్మగోనీ రమేష్, బాలకృష్ణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి

# సుదర్శన హోమం

## పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్ పల్లి జూలై 15( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం గోపాలపల్లి గ్రామంలో శ్రీవారు వేణుగోపాల స్వామి ఆలయంలో నిర్వహించిన సుదర్శన యాగ సహిత రుద్ర యాగం కార్యక్రమంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు విష జ్వరాలు రాకుండ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నాం

## మున్సిపాలిటీ చైర్మన్ పోతం శెట్టి వెంకటేష్వర్లు



భువనగిరి,జులై 15 (ప్రజాజ్యోతి): ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా వచ్చు సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా సోమవారం చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,అంటువ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాగంగా దోమల నివారణకు ప్రత్యేక చర్యలు అనగా డెంగ్యూ, మలేరియా,టైఫాయిడ్ వంటి విషపూరిత జ్వరాలు, రాకుండా,ప్రజల ఆరోగ్య సంరక్షణ నిమిత్తం నూతనంగా నాలుగు,ఫాగింగ్ మిషన్లను కొనుగోలు చేసి అట్టి వాటిని ప్రణాళిక ప్రకారం అనగా ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి,రోజుకు 8 వార్డుల చొప్పున ప్రతి చిన్న చిన్న గల్లీలలో,మరియు వార్డు మొత్తం ఫాగింగ్ చేయడం జరుగుతుందని,అన్నారు అంతే కాకుండా ప్రతిరోజు ఉదయం సమయంలో, కూడ దోమలకు సంబంధించిన,స్ప్రే కూడా చేయించడం జరుగుతుందని. ఇట్టి విషయాన్ని ప్రజలందరూ గమనించి మాకు సహకరించగలరని కోరారు.ఆ తదుపరి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల,యందు నేడు జరగబోవు వన మహోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలోనాయకులు నల్లమాస వెంకటేశ్వర్లు, అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లిలో విజయలక్ష్మి ప్రింటర్స్‌లో ఆన్లైన్ సేవలు, ఆర్టిసి కార్గో సేవలు ప్రారంభం

## కార్గో సేవలు ప్రారంభించిన నాంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు




నాంపల్లి,జులై,15(ప్రజాజ్యోతి): మండల పట్టణ కేంద్రమైన నాంపల్లిలోని విజయలక్ష్మి ప్రింటర్స్ ఆన్లైన్ సేవల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆర్టిసి కార్గో సేవలను అందించడానికి ముందుకు వచ్చింది.ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రజలకు కార్గో బస్సుల ద్వారా సామాన్ల బట్వాడకు నాంపల్లిలోని విజయలక్ష్మి ప్రింటర్స్ ఆన్లైన్ సేవల పాయింట్ వద్ద కార్గో సేవల ఏజెంట్గా కామిశెట్టి ప్రెస్ యాదయ్యను నియామకం చేశారు.సోమవారం విజయలక్ష్మి ప్రింటర్స్ ,ఆన్లైన్ సేవల పాయింట్ వద్ద నాంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాలెంక గురుపాదం టీజీఎస్ ఆర్టిసి కార్గో సేవలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.కార్గో సేవలు అందించడానికి నల్లగొండ జిల్లా రీజినల్ సేల్స్ టీం లీడర్ కే శ్యాంసుందర్, దేవరకొండ సేల్స్ టీం లీడర్ ఎన్ హరిలాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా నల్లగొండ రీజనల్ సేల్స్ టీం లీడర్ కే శ్యాంసుందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఆధ్వర్యంలో కార్గో సేవల వల్ల ప్రజలకు ఎంతో ప్రయోజనం ఉందని, నిషేధిత వస్తువులు మినహా, అన్ని రకాల సామాగ్రిని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 24 గంటల్లో వస్తు సామాగ్రిని కార్గో పాయింట్ల ద్వారా అందించే అవకాశం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలకు కార్గో సేవలను 48 గంటల్లో అంటే రెండు రోజుల్లో అందించడానికి అవకాశం ఉందన్నారు. నాంపల్లి ప్రాంత ప్రజలకు కార్గో సేవలు అందించాలన్న ఉద్దేశంతో నాంపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట విజయలక్ష్మి ప్రింటర్స్, ఆన్లైన్ సేవలు వద్ద కార్గో సేవలు పొందడానికి పేర్లు నమోదు చేసుకుని అవసరమైన సేవలు పొందవచ్చు అన్నారు.నాంపల్లి మండల కేంద్రంలో కార్గో సేవలు అందించడానికి ముందుకు వచ్చిన టి జి ఎస్ ఆర్ టి సి సంస్థకు, రీజినల్ సేల్స్ టీం లీడర్ శ్యాంసుందర్ కు, దేవరకొండ ప్రాంత సేల్స్ టీం లీడర్ కు నాంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాలెంక గురుపాదం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్గో సేల్స్ ఏజెంట్ కామిశెట్టి ప్రెస్ యాదయ్య, మణి కామిశెట్టి , పెరికేటి రమేష్, అంజి, కామల్ల బాబు, కామిశెట్టి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ "ఇంటింటా ఇన్నోవేషన్" గోడపత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



నల్లగొండ జులై 15(ప్రజాజ్యోతి): గ్రామీణ ప్రాంత ఆవిష్కర్తలకు సాధికారత కల్పించడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో రూపొందించిన "ఇంటింటా ఇన్నోవేషన్" గోడపత్రికను జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం నూతన ఆవిష్కరణల దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆవిష్కర్తలు ఆగస్టు 3లోగా నూతన ఆవిష్కరణలకు సంబంధించిన చిత్రాలు, వీడియోలను సెల్ ఫోన్ నెంబర్ 9100678543 నంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించాలని ఆయన కోరారు. ఆవిష్కర్త పేరు, వయస్సు, ఫోటో, వృత్తి, గ్రామము, మండలం, జిల్లా, ఆవిష్కరణ పేరు, ఆవిష్కరణకు సంబంధించిన వివరణ 100 పదాలతో రాసి పంపించాలని, అలాగే ఆవిష్కరణ కు సంబంధించిన నాలుగు ఫోటోలను, రెండు నిమిషాల వీడియోను పైన పేర్కొన్న సెల్ ఫోన్ నెంబర్ కు స్కాన్ చేసి అప్లై చేయాలని ఆయన వెల్లడించారు. ఈకార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిపిఓ మురళి, ఇంటింటా ఇన్నోవేషన్ నల్గొండ జిల్లా కో–ఆర్డినేటర్ మాలోతు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితుల పేరిట ప్రభుత్వ భూమి కాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**- ధీరావత్ శ్రీను నాయక్**



మిర్యాలగూడ, జులై 15,(ప్రజాజ్యోతి): నాగార్జునసాగర్ ముంపు గ్రామాల భూ నిర్వాసితుల పేరిట 23 ఎకరాల భూమిని కబ్జా పెట్టి, రెవిన్యూ అధికారుల అండదండలతో పట్టా చేయించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలంటూ సోమవారం దామరచర్ల మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ధీరవత్ శ్రీను నాయక్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కేశపురం గ్రామ శివారులో గల సర్వే నంబర్ 197లో ప్రభుత్వ భూమిని కాజేసేందుకు కన్నేసిన కొందరు నాగార్జునసాగర్ ముంపు గ్రామాల ప్రజలకు సర్వేనెంబర్ 420, 430లో భూమి కేటాయింపులు జరగా, 197 లో కూడా ఇచ్చినట్లుగా నకిలీ పత్రాలు సృష్టించి, అప్పటి రెవిన్యూ అధికారులతో కుమ్మక్కై జిన్నారెడ్డి నవనీతమ్మ పేరిట పట్టా చేయించినట్లుగా ఆరోపించారు. ఈ అక్రమ వ్యవహారంపై అధికారులు పూర్తిస్థాయి విచారణ చేపట్టి, ప్రభుత్వ భూమిని కాపాడి, అక్రమానికి పాల్పడ్డ అధికారులపై చర్యలు చేపట్టాలని కోరారు.

## అమ్మ మాట - అంగన్వాడి బాట

హాలియా,జులై15(ప్రజా జ్యోతి) : అనుముల మండల పరిధిలోని కుపాస్ పల్లి గ్రామంలో అమ్మ మాట- అంగన్వాడి బాట వారోత్సవాలను ఉపాధ్యాయురాలు పి.సునీత ప్రారంభించారు.సోమవారం గ్రామంలో వారోత్సవాలను ప్రారంభించిన అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలు నిండిన బాల బాలికలను అంగన్వాడి కేంద్రంలో అడ్మిషన్ పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఆమె తెలిపారు.గ్రామంలో ఉన్న తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించి ప్రభుత్వ సౌకర్యాలను పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా రాములమ్మ, గర్భిణులు,బాలింతలు విద్యార్థులు పాల్గొన్నారు.





## మండలంలో అంగన్వాడీల బడిబాట

సంస్థాన్ నారాయణపురం, జూలై 15, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల వ్యాప్తంగా సోమవారం అంగన్వాడీల బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, టు ప్లస్, త్రీ ప్లస్ పిల్లలు, తల్లులు గ్రామాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ తల్లులకు పౌష్టికాహారం, పిల్లల ఎదుగుదల, పుస్తకాలపై అవగాహన కల్పించారు.

# టిఎస్.యు.టి.ఎఫ్ నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం


నాంపల్లి,జులై,15(ప్రజాజ్యోతి): టీ.ఎస్.యు.టి.ఎఫ్ నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు ప్రారంభించారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాంపల్లి, ముష్టిపల్లి, దామెర, మహమ్మదాపురం, గట్ల మల్లేపల్లి ,పసునూరు, కస్తూరిబా గాంధీ వివిధ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులను యు.టీ.ఎఫ్ సభ్యులుగా చేర్చుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ గత నెలలో జరిగిన ఎస్జీటీ బదిలీలలో



ప్రభుత్వం అప్రకటిత రేషనలైజేషన్ అమలు చేసిందని, తద్వారా ప్రస్తుతం పిల్లలు ఉన్న పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ప్రభుత్వ బడుల మీద నమ్మకంతో చేరిన విద్యార్థులకు విద్యా బోధన సంకట స్థితిలో ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా పాఠశాలలో స్థానిక సంస్థలకు పారిశుద్ధ పనులు అప్పగించడం ద్వారా వారు సరైన సమయంలో పాఠశాలలను శుభ్రపరచక పోవడంతో పాఠశాలల్లో పారిశుద్ధ్యం లోపం కనిపిస్తున్నది. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య కార్మికులను వెంటనే నియమించాలని మరియు విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్న చోట అదనపు ఉపాధ్యాయ పోస్టులు కల్పించి ఉపాధ్యాయ పోస్టులు నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం, కేజీబీవీల్లో పనిచేస్తున్న బోధన మరియు బోధనేతర సిబ్బందికి మినిమం స్కేల్ వర్తింపచేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల సరెండర్ లీవ్, మెడికల్ రీఎంబర్స్మెంట్, జి.పి.ఎఫ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం యు.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నర్సింహ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావాల్సిన డి.ఏ బకాయిలను వెంటనే ప్రకటించాలని అదేవిధంగా మండలంలోని వివిధ పాఠశాలల్లో పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి జిల్లాల్లి మండల బాధ్యులు జింకల సత్యనారాయణ, పల్లెటి వెంకటయ్య, కొమ్ము నరేష్, విజయభాస్కర్, శ్రవణ్ కుమార్, రంజాన్, యాదయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, మల్లికార్జున్ రావు, ఉపాధ్యాయులు రవి, సైదులు, శంకరయ్య, లక్ష్మణ్ మరియు శిరీష, పాల్గొన్నారు.

## సంకేటి అన్వేష్ రెడ్డిని సన్మానించిన జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మర్రి నర్సింహారెడ్డి

**- నకిలీ విత్తనాలు అరికట్టి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి**



భూదాన్ పోచంపల్లి, జులై 15 (ప్రజాజ్యోతి): తెలంగాణ విత్తన అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ సంకేటి అన్వేష్ రెడ్డి హైదరాబాద్ లో బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మర్రి నర్సింహారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అరికట్టి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని రైతులకు అండగా ఉండాలని కోరారు. అలాగే పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆకుపచ్చని పోచంపల్లిగా చేద్దాం

**మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్**

భూదాన్ పోచంపల్లి, జులై 15 (ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన వన మహోత్సవంతో అందరం కలిసి ఆకుపచ్చని పోచంపల్లిగా చేద్దామని మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ కోరారు. పోచంపల్లి పురపాలక పరిధిలో గల శ్రీ బుగ్గ రామన్న దేవాలయ మార్గములో ఉన్న వెంచర్ లోని మున్సిపల్ ప్రదేశం నందు మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించినారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. వీరా రెడ్డి వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి కౌన్సిలర్లు గుండు మధు దేవరాయ కుమార్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 16 క్వింటాళ్ల రేషన్ బియ్యం సీజ్

నిడమనూరు,జూలై15(ప్రజాజ్యోతి): అక్రమంగా రేషన్ బియ్యం కొనుగోళ్లు చేసి ఆటోలో తరలిస్తున్న ఆ ఆటోను పట్టుబడి చేసిన సంఘటన నిడమనూరు మండలంలోని శాఖాపురం గ్రామంలో సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిడమానూరు మండలంలోని శాఖాపురం గ్రామం నుంచి త్రిపురారం మండలం అప్పలమ్మ గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని శీతల తండాకు చెందిన ధనావత్ జైపాల్ ఏ విజయ్, ధనవత్ కిషన్ , వీళ్ళ వెంట కూలికొచ్చిన ధనావత్ వేణు ముగ్గురు రేషన్ బియ్యం తక్కువ ధరకు కోనుగోళ్లు చేసి ఆంధ్రకు ఎక్కువ ధరలకు అమ్మకాలు చేసి అధిక లాభం కోసం శాఖాపురంలో సురేష్ తన ఇంటి వద్ద ఇతరుల వద్ద కొనుగోళ్లు చేసిదాచిన రేషన్ బియ్యంను సురేష్ ఆటోలో లోడ్ చేసుకొని వెళుతున్న క్రమంలో సమాచారం మేరకు ఆటోను పట్టుకుని 16 క్వింటాళ్ల బియ్యాన్ని సీజ్ చేసి నిడమనూరు పోలీస్ స్టేషన్ కు తరలించి వారందరిపై కేసు నమోదు చేస్తున్నారు. వీరు చుట్టుపక్కల గ్రామాలల్లో రేషన్ బియ్యాన్ని తక్కువ ధరలకు కొనుగోలు చేసుకొని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని దాచేపల్లి ,పిడుగురాళ్ల తదితర ప్రాంతాలకు అమ్మి వారు అధిక లాభం కోసం ఆశిస్తున్నారు. వారిపై నిడమనూరు ఎస్ఐ గోపాల్ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# శ్రీవారి దర్శనానికి తెలంగాణ విఐపి దర్శన లేఖలను అనుమతించాలి

**గుత్తా యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు వనమ వెంకటేశ్వర్లు**



నల్లగొండ జులై 15(ప్రజాజ్యోతి): తిరుమల తిరుపతి దేవస్థానంలో తెలంగాణ మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, రాజ్యసభ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యుల లేఖలను పరిగణలోకి తీసుకోవాలని గుత్తా సుఖేందర్ రెడ్డి యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు,ఆర్యవైశ్య మహాసభ నల్గొండ జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం నాడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు శుభాకాంక్షలు తెలిపారు.తిరుపతి వెంకటేశ్వరుని సన్నిధికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు అన్న ప్రసాదాలు వసతులు కల్పించి భక్తులకు దైవదర్శనము అనుకూలంగా జరిపించి స్వగృహాలకు పంపించాలని కోరారు గత ప్రభుత్వంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో తెలంగాణ ఎమ్మెల్యేల మంత్రుల సిఫారసు లేఖను పక్కకు పడేసి ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా అవమానించడం జరిగింది. కాబట్టి గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిచేసి ఇప్పటికైనా తెలంగాణ ఎమ్మెల్యేలు మంత్రులు నాయకుల సిఫారసు లేఖలను పరిగణలోకి తీసుకొని భక్తులకు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తో మాట్లాడి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.

## శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



చిట్యాల జులై 15(ప్రజాజ్యోతి): నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం నార్కట్ పల్లి మండలం గోపలాయపల్లి గ్రామంలో శ్రీవారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానం నందు నేటి నుండి ఈనెల 21 వరకు జరుగు శ్రీ హరిహర వేద స్మార్థ పాంచ రాత్రి ఆగమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్రహ్మ శ్రీ చే బియ్యం రాఘవ శర్మ ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ శ్రీకృష్ణ గణాపాటి బ్రహ్మోత్సవంలో సుదర్శన యాగ సహిత రుద్రయాగము శ్రీకృష్ణ యజుర్వేద క్రమ స్వస్తి పూర్వక వేద పారాయణ ఋగ్వేద పారాయణం సప్త దీక్షతో అత్యంత వైభవంగా సోమవారం నాడు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమమునకు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశము పాల్గొన్నారు. ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దంపతులు వేద పండితులు వేద పాఠశాల విద్యార్థులు భక్తులు పాల్గొనడం జరిగింది. మంగళవారము లక్ష్మీ గణపతి హోమము,బుధవారము నవగ్రహ హోమము, గురువారము మృత్యుంజయ హోమము, శుక్రవారం కుబేర హోమము, శనివారము మన్యుసూక్త హోమము,ఆదివారము స్వామివారి కల్యాణము అత్యంత వైభవోపేతంగా జరుపబడును ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి తెలిపారు.

## ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేసిన కిష్టాపురం యువకులు

మునుగోడు జూలై15(ప్రజాజ్యోతి): గ్రామీణ క్రీడా ప్రాంగణం కొరకు కృష్టాపురం యువకులు మునుగోడు ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు.మునుగోడు మండల పరిధి కృష్టాపురం గ్రామానికి చెందిన యువకులు ప్రతి గ్రామంలో గ్రామ యువత కొరకు క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని,రెవెన్యూ అధికారులు ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి ప్రతి గ్రామంలో గ్రామీణ క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ స్థలము గుర్తించి కొంతవరకు ఆట స్థలానికి కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోయ లింగస్వామి,చేపూరి మహేష్,బోయ సురేష్,ప్రజ్ఞున్న,పాలుట్ల శ్యాం కుమార్, చెన్నగోని వంశీ,నీరుడు శేఖర్,లక్ష్మణ్ అరూరి కృష్ణ,సురిగి స్వామి,బొంగు మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## యోగ,ధ్యానం తో శారీరకంగా మానసికంగా దృఢమవుతారు - ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, జులై 15,( ప్రజా జ్యోతి ): క్రమం తప్పకుండా యోగ, ధ్యానం చేయటం వలన మనుషులు శారీరకంగా, మానసికంగా దృఢంగా మారుతారని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్)అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఏఆర్సి గార్డెన్లో హార్ట్ ఫుల్ నెస్ సంస్థ, శ్రీరామచంద్ర మిషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత యోగా, ధ్యాన శిక్షణ మరియు ఉచిత వైద్య శిబిరాన్ని సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ ఎదుగుదలకు ఉపయుక్తమైన ధ్యాన యోగ శిక్షణను ఉచితంగా అందజేయడంతో పాటు, వైద్య శిబిరాన్ని కూడా ఏర్పాటు చేయటం అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ యోగ జ్ఞానాన్ని వారి దినచర్యలో భాగంగా చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.







## బిఆరెస్ విద్యార్థి యువజన విభాగం ముందస్తు అక్రమ అరెస్ట్ అప్రజాస్వామికం

**నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు చిలువేరు శేఖర్**

భూదాన్ పోచంపల్లి, జులై 15 (ప్రజాజ్యోతి): తెలంగాణలోని నిరుద్యోగ యువత డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలంటూ హైదరాబాద్ లో ధర్నా చేస్తుండగా వారికి మద్దతు తెలిపిన బిఆరెస్ విద్యార్థి యువజన విభాగం నాయకులను ముందస్తు అక్రమ అరెస్ట్ అప్రజాస్వామికం అని నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు చిలువేరు శేఖర్ అన్నారు. పోచంపల్లి పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా బిఆరెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు చిలువేరు శేఖర్ యువజన విభాగం భువనగిరి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు చింతకింది కిరణ్ పోచంపల్లి మండల బిఆరెస్ పార్టీ యువజన విభాగం కల్వారి శ్రీకాంత్ పోచంపల్లి పట్టణ యువజన విభాగం నాయకులు సిద్దుల ప్రభాకర్ ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు.

## అమ్మ మాట- అంగన్వాడి బాట



హుజూర్ నగర్, జులై 15 (ప్రజా జ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని లింగగిరి సెక్టార్ లో సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ హేమా దేవి పాల్గొని మాట్లాడుతూ రెండున్నర ఏళ్ళు వయసు దాటిన చిన్నారుల పేర్లను అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేయించుకోవాలని, కేంద్రంలో లభించే ఫలాలు ప్రతి ఒక్కరు పొందాలని, పేద పిల్లలకు కూడా ప్రైవేట్ తరహాలో ప్రీస్కూల్ విద్య అందించడమే దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి, బోధించే విద్య, అందించే సేవల గురించి సూపర్వైజర్, టీచర్లు తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిక్కుళ్ళ గోవింద్, పంచాయతీ కార్యదర్శి సోనేర్, పాఠశాల కమిటీ చైర్మన్ సైదమ్మ, అంగన్వాడి టీచర్లు జరీనా బేగం, స్రవంతి, మీరాభి, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

# కుప్పల వెంకన్న కుటుంబాన్ని పరామర్శించిన గుత్తా అమిత్ రెడ్డి



## 2 లక్షల ఆర్థిక సాయం అందజేత

చిట్యాల జులై 15(ప్రజాజ్యోతి): నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మండలం నేరడ గ్రామంలో ఇటీవల కాలంలో మరణించిన జర్నలిస్ట్ కుప్పల వెంకన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి అనంతరము కుటుంబ సభ్యులను పరామర్శించి వెంకన్న పిల్లల చదువుల నిమిత్తం 2 లక్షల రూపాయల నగదును మృతుడు కుప్పల వెంకన్న కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక అమరేందర్ రెడ్డి (ఎన్నారై), వనం వెంకటేశ్వర్లు, వర్గాల గాలిబ్, వద్దగాని నరసింహ, మిరియాల నరేష్, ముషం శ్రీనివాస్, తిరుగుడు సన్యాసిరావు, వల్లపు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట-అంగన్వాడీ బాట స్పెషల్ డ్రైవ్ ర్యాలీ

నాగారం జులై 15 ప్రజా జ్యోతి: మండల పరిధిలోని వర్ధమానుకోట, లక్ష్మాపురం పస్తాల,అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల నమోదు సంఖ్యను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న "అమ్మ మాట-అంగన్వాడీ బాట" స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం గ్రామంలో అంగన్వాడీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి రెండున్నర నుంచి 5 ఏళ్ల వయసు లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించి వారి ఆరోగ్యం,విద్య పై దృష్టి సారించాలని,గ్రామీణ స్థాయి విద్యను బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పి.వెంకన్న, పంచాయతి కార్యదర్శి జలగం అంబేద్కర్,అంగన్వాడీ టీచర్ దాసరి లక్ష్మి, గుండ రూప , బింగి మంజుల, కవిత,ఆయా సుశీల నాగమ్మ హేమలత లింగమ్మ,తల్లిదండ్రులు గండెల నాగరాజు, మౌనిక,విద్యార్థులు పాల్గొన్నారు.





# ఘనంగా మొహర్రం వేడుకలు

నాగారం జులై 15 ప్రజా జ్యోతి : త్యాగానికి ప్రతీక అయిన మొహర్రం వేడుకలను సోమవారం మండల పరిధిలోని పస్తాల గ్రామంలో భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు ఆదివారం రాత్రి చిన్న శరగత్ వేడుకను పురస్కరించుకొని పీర్ల కొట్టం ఎదుట భక్తులు అగ్నిగుండాన్ని ఏర్పాటు చేసి దానిచుట్టూ కోలాహలంగా అలావా ఆట ఆడారు. అనంతరం తెల్లవారు జామునుంచి పీర్లను ఎత్తుకొని గ్రామంలో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించగా, భక్తులు పీర్లకు కుడకలను కట్టి, దట్టీలు కట్టి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.


# పోగొట్టుకున్న మొబైల్ ను తిరిగి అప్పగించిన పెద్దవూర ఎస్ ఐ పి.వీరబాబు

పెద్దవూర జులై 15 (ప్రజాజ్యోతి) మండల కేంద్రంలోని పెద్దవూర మండలం లోని పులిచర్ల గ్రామ శివా రులో తిరుమలగిరి సార్ కు చెందిన ఐతగోని శ్రవణ్ 23.5.2023 తారీకు రోజున వివో మొబైల్ ను పోగొట్టుకోగ ఈరోజు 15.07.2024 రోజునా మొబైల్ ను సెయిర్ ద్వారా ట్రేస్ చేసి పిర్యాదికి మేరకు పెద్దవూర ఎస్ ఐ. పి వీరబాబు అప్పగించాడైంది.




# రాచకొండలో ఫిలింసిటీ ఏర్పాటు చేస్తామన్నందుకు సీఎం రేవంత్‌కు, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిలకు కాంగ్రెస్ నేతల కృతజ్ఞతలు

సంస్థాన్ నారాయణపురం, జులై 15, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ గుట్టలలో రాష్ట్ర ప్రభుత్వం ఫిలిం సిటీనీ ఏర్పాటు చేస్తామని చెప్పడం పట్ల స్థానిక కాంగ్రెస్ నేతలు హర్షం ప్రకటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు విలేకరులతో మాట్లాడారు. యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ మాట్లాడుతూ వందల సంవత్సరాల క్రితం రాచకొండ గుట్టల్లో రాజ్యాన్ని నెలకొల్పి రాజులు పరిపాలన చేసినట్టు తెలిపారు. అలాంటి రాచకొండ గుట్టలలో నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఫిలిం సిటీని ఏర్పాటు చేస్తామని చెప్పడం అదృష్టం అన్నారు. రాచకొండ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏపూరి సతీష్, కాంగ్రెస్ నాయకులు కరెంటోతు శ్రీనివాస్ నాయక్, ఎండి నయీమ్ షరీఫ్, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, కొర్ర లచ్చిరాం నాయక్, జక్కిడి బాల్రెడ్డి, రాచకొండ రమేష్ బాబు, ఉప్పల కృష్ణ, ఉప్పల నాగరాజు, జక్కుల యాదయ్య, కొరిమిద్ద గోపాల్, కొర్ర నాను నాయక్, కాట్రూత్ రవీం దర్ నాయక్, సేవా నాయక్, కుర్ర శంకర్, ఏపూరి శివయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగపరుచుకోవాలి



నాంపల్లి,జులై,15(ప్రజా జ్యోతి): నల్లగొండ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అపూర్వ స్పందన వస్తున్నట్లు స్థానిక మండల పరిషత్ అధికారి స్వర్ణకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు తమ సమస్యలను పంచాయతీ రాజ్ లో 3, రెవిన్యూలో 30, టిఎస్ ఆర్టిసిలో 1,ఎలక్ట్రిసిటీలో 1 విభాగాలలో మొత్తం 35 అప్లికేషన్స్ వచ్చినట్లు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని అన్నారు.

# అక్రమ నిర్మాణాలు,శిథిల భవనాల కూల్చివేతకు శ్రీకారం

మిర్యాలగూడ, జూలై 15,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో శిథిల, అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలు తొలగించే కార్యక్రమానికి సోమవారం శ్రీకారం చుట్టారు. మిర్యాలగూడ పట్టణం 31వ వార్డు బంగారుగడ్డలోని మోదుగు వెంకన్న బ్రదర్స్ ఇంటినంబర్ 7-958 శిథిలమైందని వర్షాకాలం వానలకు కూలే అవకాశం ఉందని కూల్చేయాలని నోటీసులు ఇచ్చామని, కూల్చక పోవడంతో తామే ఈ రోజు జెసిబితో కూల్చామని కమిషనర్ ఎండి. యూసుఫ్ తెలిపారు. అదేవిధంగా ఈదులగూడెంలో అక్రమణలను తొలగించమని తెలిపారు. ఈదులగూడెం వై జంక్షన్ వద్ద అక్రమ నిర్మాణాన్ని కూల్చి వేశామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సోమయ్య, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ ఎండి. అక్బర్ సిబ్బంది పాల్గొన్నారు.





# ముందస్తు అరెస్ట్



నాగారం జూలై 15 ప్రజా జ్యోతి: మెగా డీఎస్సీ మరియు గ్రూప్ 2 గ్రూప్ 3 పోస్టులు పెంచి పరీక్షలు వాయిదా వేయాలని నేడు సచివాలయం ముట్టడిలో భాగంగా సోమవారం నాగారం పరిధిలోని బిఆర్ఎస్వి విద్యార్థి నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు . అరెస్ట్ అయిన వారిలో తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్, బిఆర్ఎస్వి మండల అధయక్షుడు జిల్లా మధు ఉపాధ్యక్షుడు చిప్పలపల్లి బాలస్వామి లను పోలీసులు అరెస్టు చేశారు.

## పూర్వ విద్యార్థులు పాఠశాలకు బీరువా బహూకరణ

**మండల విద్యాధికారి రవి**




పెన్ పహాడ్ జులై 15(ప్రజా జ్యోతి):పెన్ పహాడ్ మండలం కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల పెన్ పహాడ్ పాఠశాలలో 2005-06 విద్యా సంవత్సరం పదవ తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు పాఠశాలకు బీరువాను బహూకరించారుఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు , ఎంఈఓ నకిరేకంటి రవి మాట్లాడుతూ పాఠశాలకు పూర్వ విద్యార్థులు బీరువా బహుకరణ ఎంతో అభినందనీయమని చదివిన పాఠశాలను గుర్తుంచుకొని పాఠశాలకు చేదోడు వాదోడుగా సహాయం అందించడానికి ముందుకు వచ్చిన పూర్వ పాఠశాల విద్యార్థులను అభినందించినారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కృష్ణ ప్రసాద్ ,పూర్వ విద్యార్థులు వెంకన్న, సైదులు ,జావిద్ నాగరాజు , వారి యొక్క మిత్రులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోప్పుల జైపాల్ రెడ్డి**

మునగాల జూలై 15 (ప్రజాజ్యోతి): మునగాల మండలం జగన్నాధపురం గ్రామానికి చెందిన వెంపటి నరసయ్యకు సీఎం సహాయ నిధి నుండి వచ్చిన 65 వేల రూపాయల చెక్కును మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి సోమవారం మండల కేంద్రంలో వెంపటి నరసయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా జయపాల్ రెడ్డి మాట్లాడుతూ పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని, పేదలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జగన్నాధపురం మాజీ సర్పంచ్ నలమాద మల్సూర్, మాజీ ఎంపిటీసీ జిల్లా వెంకటేశ్వర్లు, మచ్చ జానయ్య ,మల్లయ్య, ఇతరులు పాల్గొన్నారు.



# ఆయిల్ పామ్ తోటలను సాగుచేయాలి

**జిల్లా ఉద్యాన అధికారి నాగయ్య**

పెనపహాడ్ జులై 15(ప్రజా జ్యోతి): ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ తోటలను సాగు చేసినట్లు అయితే రైతులు ఆర్థిక%శీ%గా అభివృద్ధి చెందవచ్చు అని జిల్లా ఉద్యాన పట్టుపరిశ్రమ అధికారి తీగల నాగయ్య అన్నారు. మండల మండల పరిధి లోనీ పొట్లపహాడ్ గ్రామంలో ఎగ్గడి యాదగిరి నూతనంగా సాగు చేస్తున్నటువంటి ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమంను అయన ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటెందు కు గాను ఈనెల 14 నుండి 30 ఆయిల్ పామ్ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ న్నామని చెప్పారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసి రైతులు ఆర్థిక%శీ%గా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు.ఆయిల్ పామ్చెట్లు నాటిన నాలుగో వ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది అని తెలిపారు.ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. ఎరువులు



మరియు అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూపాయలు 4200/- చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం ఇవ్వబడును. గరిష్టంగా ఒక రైతుకు 12:50 ఎకరాల వరకు డ్రిప్పు రాయితీ వర్తిస్తుందనీ నమ్మకమైన నీటి వసతి గల రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను సాగు చేసి, అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఒక ఎకరానికి దిగుబడి పది టన్నుల వరకు వస్తుందనీ మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలుగా ప్రస్తుతం మార్కెట్లో బాగా డిమాండ్ ఉన్న కూరగాయలను, వాణిజ్య పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.. ఆయిల్ పామ్ తోటలు సాగు చేయాలనుకున్న

ఆసక్తి గల రైతులు ఉద్యాన శాఖ అధికారులకు దరఖాస్తు చేయలని కోరారు.. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ప్రాంతీయ ఉద్యాన అధికారి కన్న జగన్, మండల వ్యవసాయ అధికారి సందీప్, ఎ ఈ ఓ శైలజ,పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ మేనేజర్ హరీష్ జూనియర్ మేనేజర్ శశి కుమార్ ,క్షేత్ర సహాయకులు లక్ష్మినారాయణ రైతులు తూము ఇంద్ర సేనా రావు, తూము నవీన్, జనార్దన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**



నల్లగొండ జులై 15(ప్రజాజ్యోతి): తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో కి చేరికలు జరుగుతున్నాయి అన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం నాడు నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయం నందు నకిరేకల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మురారిశెట్టి ఉమారాణి - కృషమూర్తి, 20వ వార్డు కౌన్సిలర్ చౌవుగోని రాములమ్మ - సైదులు ఆయ వార్డులకు చెందిన బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి సోమవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిరేకల్ మున్సిపాలిటీని సుందరీకరణ చేయడమే లక్ష్యంగా పని చేస్తాం....ప్రతి వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, అభివృద్ధికి తోడ్పాటు ఉంటాము, పాత, కొత్త తేడా లేకుండా ప్రతి ఒక్కరికి సమూచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి మెనీఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు నకిరేకంటి ఏసుపాదం, మాజీ సర్పంచ్ పన్నాల రంగమ్మ రాఘవరెడ్డి, మాజీ యం.పి.పి లింగాల వెంకన్న,స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## టెండర్స్ ప్రక్రియను వేగవంతంగా చేపట్టండి

**మున్సిపాలిటీల పరిధిలో చేపట్టే పనులపై సమీక్ష నిర్వహణ**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



సూర్యాపేట కలెక్టరేట్,జూలై 15(ప్రజాజ్యోతి):మున్సిపల్ పరిధిలో చేపట్టే పనులకు సత్వరమే టెండర్స్ ప్రక్రియను చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో కోదాడ,హుజూర్ నగర్,నేరేడు చర్ల మున్సిపాలిటీ ల పరిధిలో పి.యూ.ఎఫ్.ఐ. డి.సి ద్వారా కోదాడ కు రూ.20 కోట్లు,హుజూర్ నగర్ కి రూ.5 కోట్లు,అలాగే నెరేడుచర్ల 15 కోట్లు మొత్తం రూ.40 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు.ఆయా మున్సిపాలిటీల పరిధి లలో చేపట్టవలసిన పనులపై సమీక్షించారు.అలాగే మున్సిపల్ నిబంధనల మేరకు డి.పి.ఆర్.పూర్తి చేసి వారం లోపు టెండర్స్ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.తదుపరి మున్సిపాలిటీ వారీగా చేపట్టిన పనులు,చేపట్టవలసిన పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్.సి.నర్సింహారావు,మిషన్ భగీరథ ఈ.ఈ శ్రీనివాస్,పి.ఆర్.వెంకటయ్య,మున్సిపల్ కమిషనర్లు శ్రీనివాస్ రెడ్డి,నేరేడు చర్ల అశోక్ రెడ్డి,ఈ. ప్రసాద్,కోదాడ డి.ఈ సత్యరావు ఏ.ఈ లు నరేందర్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా కౌన్సెలింగ్ నిర్వహణ

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



సూర్యాపేట కలెక్టరేట్,జూలై 15(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా పరిషత్ పరిధిలో బదిలీ ఉత్తర్వులకు లోబడి కౌన్సెలింగ్ పకడ్బందీగా చేపట్టామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ మొదటి అంతస్తులో గల సమావేశ మందిరంలో వివిధ క్యాడర్ లలో 79 మందికి కౌన్సిలింగ్ నిర్వహించి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగు తుందని కలెక్టర్ తెలిపారు.ఈ కౌన్సెలింగ్ లో ఎం పి ఓ లు 12 మంది, గ్రేడ్ 1 పంచాయతీ సెక్రెటరీలు 4,గ్రేడ్ 2 పంచాయతీ సెక్రెటరీలు 17 మంది, గ్రేడ్ 3 పంచాయతీ సెక్రెటరీలు 34 మంది,పర్యవేక్షకులు 6 మంది,సీనియర్ అసిస్టెంట్లు 6 మొత్తం 79 మందికి ఉన్నారని కలెక్టర్ తెలిపారు. ఈ కౌన్సెలింగ్ జెడ్.పి. సి. ఈ. ఓ అప్పారావు,డి.పి.ఓ సురేష్ కుమార్ ల సమక్షంలో పారదర్శకంగా నిబంధనల మేరకు కౌన్సెలింగ్ నిర్వహించామని కలెక్టర్ పేర్కొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జన్మదిన వేడుకలు

మునగాల జులై 15 (ప్రజాజ్యోతి): మునగాల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పుల జానకి రెడ్డి జన్మదిన కార్యక్రమాన్ని ముకుందాపురం గ్రామంలోని ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో జానకి రెడ్డి అభిమానులు ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమం లో జానకి రెడ్డి కేక్ కట్ చేసి, అనాథ వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జానకి రెడ్డి కుటుంబ సభ్యులతో పాటు ఆయన అభిమానులు గరపాకుల సతీష్, మానుపటి నాగరాజు, సిరికొండ నవీన్, సిరికొండ రామ కృష్ణ, పగ్గిళ్ల రవి,రాకేష్, సతీష్, గోవర్ధన్, గోపి,రాంబాబు, రంజి త్, నవీన్‌లు పాల్గొన్నారు.

